క్లుప్తంగా

ఆలయాల ఆస్తులను పరిరక్షించాలి



ట్రస్టు బోర్డు ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుబాబు

గణపవరం: ఆలయాలకు ఎందరో దాతలు సమకూర్చిన విలువైన ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయని, ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు దేవుడి ఆస్తులకు కాపలాదారులుగా ఉండాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం గణపవరం బస్టాండు ఎదురుగా సలాదివారి వీధిలో ఉన్న రామాలయం నూతన ట్రస్టు బోర్డు ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ట్రస్టుబోర్డు అధ్యక్షుడిగా సలాది నరేష్, సభ్యులుగా పువ్వల రాణి, అడపా కృష్ణవేణి, నడింపల్లి వెంకట్రాజు, శానాపతి భూలక్ష్మి, మాచరపు దేవి, ననేటి మోహన్, శ్రీనివాసుల సుబ్రహ్మణ్యం ప్రమాణ స్వీకారం చేశారు.

నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలి

భీమడోలు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గద్దె దిగితేనే నిత్యావసర వస్తువుల ధరలు తగ్గుతాయని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్.లింగరాజు అన్నారు. భీమడోలు రైస్ మిల్లు వెనుక గల కాలనీలో సీపీఎం ఆధ్వర్యంలో సమరభేరి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేసారు. ప్రజల నుంచి సంతకాల సేకరించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిత్యావసర వస్తువుల ధరలను తక్షణమే తగ్గించాలని, ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నేతలు కట్టా భాస్కరరావు, కేతా నాగయ్య, బీబీ పాల్గొన్నారు.

ఏనుగు లక్ష్మి మృతికి సంతాపం

దెందులూరు: గోపన్నపాలెంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర రైస్‌మిల్లు అధినేత ఏనుగు వెంకటేశ్వరరావు సతీమణి లక్ష్మి శుక్రవారం మృతి చెందారు. ఆమె భౌతికకాయం వద్ద ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భర్త వెంకటేశ్వరరావు, కుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష్మి మృతికి సంతాపం తెలిపారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, పార్టీ అధ్యక్షులు వీరంకి సత్యనారాయణ, మాగంటి కృష్ణమోహన్, ఎంపీటీసీ ఏనుగు అంజలి ప్రసాద్, కొండేటి గంగాధరబాబు, మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు, ఉపసర్పంచ్ తోట పద్మారావు, మోదుగు నాగలింగేశ్వరరావు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామికి విశేష పూజలు

పెదపాడు: మండలంలోని అప్పనవీడులోని అభయాంజనేయస్వామి వారి జన్మ నక్షత్రం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం స్వామి వారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో చైర్మన్ నెర్సు భూషణం ఈఓ కూచిపూడి శ్రీనివాస్, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు సీతారామపురం గ్రామానికి చెందిన పోట్ల వెంకటేశ్వరస్వామి అన్నదానం చేశారు.

నేడు వైఎస్సార్ విగ్రహావిష్కరణ

గణపవరం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఈనెల 2వతేదీ శనివారం ఉదయం 8.30 గంటలకు గణపవరం సంతమార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఆవిష్కరిస్తారు. అనంతరం వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాల్లో వాసుబాబు పాల్గొంటారు.

నాడు-నేడు పనుల పరిశీలన

దెందులూరు: ఉండ్రాజవరం ప్రాథమిక పాఠశాలను పాఠశాలలో నాడు-నేడు పనులను మండల విద్యాశాఖాధికారి ఎవీఎస్‌వీ ప్రసాద్ తనిఖీ చేశారు. నాడు-నేడు పనులు వేగవంతం చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించి, ప్రభుత్వ లక్ష్యాలు అధిగమించాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీలను కోరారు. అనంతరం రికార్డులు, ఆట స్థలం, మధ్యాహ్న భోజనాన్ని ఎంఈవో పరిశీలించారు.

ఆయిల్‌పామ్ గెల కోతలో మెలకువలు పాటించాలి

దెందులూరు: ఆయిల్‌పామ్ గెలలు కోసేటప్పుడు మెలకువలు పాటించాలని పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ సీనియర్ మేనేజర్ డాక్టర్ పీ మోహన్ అన్నారు. శుక్రవారం సోమవరప్పాడులో పతంజలి సంస్థ ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ గెల కోత విధానంపై సాగురైతులకు మెళకువలను ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. పక్వానికి రాకుండా గెలలు కోయడం వల్ల ఓఈఆర్ శాతం తగ్గి పరిశ్రమకు నష్టం జరుగుతుందన్నారు. ఆయిల్‌పామ్ సాగు రైతులు తగు సూచనలు, సలహాలతో కోత, సాగు పనులు చేయాలని పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ సీనియర్ మేనేజర్ డాక్టర్ పీ మోహన్ అన్నారు. కార్యక్రమంలో దెందులూరు కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, రైతులు ఉన్నారు.

పేదలకు మేలు చేయడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం



పెదనిండ్రకొలను సభలో మాట్లాడుతున్న ఎంపీ శ్రీధర్



పత్తేపురం నుంచి ర్యాలీగా ద్విచక్రవాహనంపై ఎంపీ శ్రీధర్, ఎమ్మెల్యే వాసుబాబు

- ఎంపీ కోటగిరి శ్రీధర్
- పెదనిండ్రకొలను గడపగడపకు 200వ రోజు ముగింపు సభ
- వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో ఉత్సాహం నింపిన ఎమ్మెల్యే, ఎంపీలు

నిడమర్రు: పేదవాడికి మేలు చేయడమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్ అన్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలో ప్రారంభించిన గడపగడపకు మన ప్రభుత్వం శుక్రవారంతో 200వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పెదనిండ్రకొలనులో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు నియోజకవర్గంలో అన్ని గ్రామాల నుంచి వైసీపీ శ్రేణులంతా వెయ్యి ద్విచక్రవాహనాలపై భారీ ర్యాలీగా పెదనిండ్రకొలను తరలివచ్చారు. పత్తేపురం నుంచి పెదనిండ్రకొలను వరకూ ఆ ర్యాలీలో వాహనం వాసుబాబు నడపగా, వెనుక ఎంపీ శ్రీధర్ కూర్చుని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. అనంతరం నిర్వహించిన సభలో ఎంపీ మాట్లాడుతూ ప్రతి పక్షాలు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా 2024లో వచ్చేది జగనన్న ప్రభుత్వమే అన్నారు.అర్హత ఉండి లబ్ధిపొందని వారి ఇంటికి నేరుగా ప్రభుత్వ అధికారులు వెళ్లి వారి తలుపుతట్టి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. యువగళం పేరుతో ఉంగుటూరు నియోజకవర్గానికి లోకేష్ ఎటువంటి అజెండా లేకుండా ఏ ముఖం పెట్టుకుని వస్తున్నాడో ప్రజలు నిలదీయ్యాలన్నారు. జెడ్పీ చైర్మన్ గంటా పద్మశ్రీ మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా, అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా పథకాలను ప్రజలకు ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ నవరత్నాలు ద్వారా ఈ నాలుగేళ్లలో రూ.2.16 లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. టీటీడీ పాలక మండలి సభ్యుడు గాదిరాజు సుబ్బరాజు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం సీఎం జగన్ గొప్ప విప్లవాత్మక పథకాలు తీసుకువచ్చి గ్రామ స్వరాజ్యాన్ని సాధించగలిగారన్నారు. పార్టీ పరిశీలకులు వేండ్ర వెంకటస్వామి, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు వెజ్జు వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ కోడే కాశి, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, నాలుగు మండల కన్వీనర్లు సంకు సత్యకుమార్, దండు రాము, ఎం. మంగారావు, రావిపాటి సత్యశ్రీనివాస్, సర్పంచ్ ముగ్గళ్ల యాకోబు, వైఎస్ ఎంపీపీ బండి విస్సాకు, ఎంపీటీసీ చినిమిల్లి నరసింహమూర్తి, పార్టీ అధ్యక్షుడు కోడూరి రాంబాబు, సొసైటీ అధక్షుడు దాట్ల శివ తదితరులున్నారు.

పెదనిండ్రకొలనులో నేడు మెగా వైద్యశిబిరం

నిడమర్రు: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో శనివారం దివంగత సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. ఉదయం 9గంటలకు బువ్వనపల్లిలోని వైఎస్సార్ విగ్రహం వద్ద, పెదనిండ్రకొలనులో పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్యశిబిరంలో ఎమ్మెల్యే వాసుబాబు పాల్గొంటారన్నారు.

దెందులూరులో అగ్నిప్రమాదం



దెందులూరు: స్థానిక కాశీకాలనీలో గురువారం రాత్రి విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా రెండిళ్లు దగ్ధమయ్యాయి. డి.సత్యనారాయణ, రామాంజనేయులకు చెందిన ఇళ్లు సామగ్రితో పాటు పూర్తిగా కాలిబూడిదయ్యాయి. బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. వీఆర్‌ఓ అనిల్, గ్రామ కార్యదర్శి వీఎస్ చౌదరి ఘటనా స్థలిని పరిశీలించారు. తహసీల్దార్‌కు నివేదిక అందిస్తామన్నారు.

విద్యారంగానికి అధిక ప్రాధాన్యత



గణపవరం హైస్కూల్లో రూ.2 కోట్లతో నిర్మించిన అదనపు భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

గణపవరం: ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్ది పేద విద్యార్థులు ప్రపంచస్థాయిలో పోటీ పడేలా విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం గణపవరం బాలుర ఉన్నత పాఠశాలలో రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించిన పాఠశాల అదనపు గదుల సముదాయాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వహించిన సభకు హెచ్‌ఎం మూర్తి అధ్యక్షత వహించారు. సభలో వాసుబాబు మాట్లాడుతూ ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా పేద విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో బోధనను అమలుచేసి పేద విద్యార్థులను ప్రపంచస్థాయిలో పోటీ పడేలా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చారని అన్నారు.

చదివిన పాఠశాలను ప్రారంభించడం అదృష్టం

గణపవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోనే తన విద్యాభ్యాసం సాగిందని, ఈరోజు ఎమ్మెల్యేగా ఈ పాఠశాలలోనే రూ.3కోట్లతో నూతన భవనాలను నిర్మించి, ప్రారంభించే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. దశాబ్దాల క్రితం నిర్మించిన పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరడంతో 18 గదులతో రెండు భవనాలను మంజూరు చేయించానని తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈవో కె. రాంబాబును ఎమ్మెల్యే సన్మానించారు. తొలుత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సూర్యబలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి, ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి, వైస్ ఎంపీపీ సలాది రత్నకుమారి, జిల్లా వైఎస్సార్ సీపీ కార్యదర్శి నడింపల్లి సోమరాజు, సర్పంచ్ మూర అలంకారం, ఎంపీటీసీ సభ్యుడు దండు రవి, బత్తి సీతామహాలక్ష్మి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండురాము, పట్టణ అధ్యక్షుడు రొంగలశ్రీను, నాయకులు మాదేటి సురేష్, తెనాలి సునీల్, కొండేటి వెంకటరత్నం, మారిశెట్టి అబ్బులు, ఎంఈవోలు పుచ్చల శేషు, జి.బాలయ్య, తహసీల్దార్ పమ్మి లక్ష్మి పాల్గొన్నారు.

పంచాయతీ విధులు, పరిపాలన అంశాల పరిశీలన



భీమడోలు పంచాయతీలో పలు అంశాలపై వివరాలు సేకరిస్తున్న ట్రైనీ కలెక్టర్ పూజ

భీమడోలు: భీమడోలు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ట్రైనీ కలెక్టర్ పూజ సందర్శించారు. నాలుగు రోజుల క్షేత్ర పర్యటనలో భాగంగా భీమడోలు మొదటి రోజైన శుక్రవారం గ్రామ పంచాయతీని సందర్శించిన ఆమె పంచాయతీ కార్యదర్శి ఎస్.ఠాగూర్ పలు అంశాలను వివరించారు. గ్రామ కార్యదర్శి విధులు, పరిపాలన, పంచాయతీ నిర్వహణ, నిధులు, వాటి వినియోగం, సమావేశాలు, ఆదాయ, వ్యయాలు, ఎన్నికలు వాటి నిర్వహణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేలు, ఆసుపత్రులు, పారిశుధ్య నిర్వహణ, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం తదితర విషయాలపై ఆమె క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. పంచాయతీలు ఆదాయాన్ని పెంచుకునేందుకు తీసుకునేందుకు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీసారు. తొలుత సర్పంచ్ పాము సునీతామాన్ సింగ్ పుష్పగుచ్ఛం అందించి ట్రైనీ కలెక్టర్‌కు స్వాగతం పలికారు.

పింఛన్ దరఖాస్తుల పరిశీలన



భీమడోలులో దరఖాస్తుదారుల నుంచి వివరాలు సేకరిస్తున్న ఎంపీడీవో ఆంజనేయబాబు

భీమడోలు: కొత్తగా పింఛన్ల కోసం అందించిన దరఖాస్తులను శుక్రవారం అధికారులు గ్రామాల్లో పర్యటించి పరిశీలించారు. జనవరి నుంచి జూలై వరకు మండల వ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న వారిలో 186 మందికి ప్రభుత్వం కొత్తగా పింఛన్లు మంజూరు చేసింది. మరికొంత మందికి పింఛన్లు మంజూరు చేయాలనే ఉద్దేశ్యంతో పెండింగ్‌లో ఉన్న 368 దరఖాస్తులను పరిశీలించే కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో మండలంలోని గ్రామాల్లో ఉంగుటూరు ఎంపీడీవో యువీ ఆంజనేయబాబు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి దరఖాస్తులను పరిశీలించారు. భీమడోలు, అంబర్‌పేట, పూళ్ల, గుండుగొలనులో దరఖాస్తుదారుల వద్దకు వెళ్లి వివరాలు నమోదు చేశారు. భీమడోలు ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవిని ఉంగుటూరు మండలంలోని పింఛన్ దరఖాస్తులను పరిశీలించారు.

టీటీడీ బోర్డు సభ్యుడు పెదబాబుకు ఘన స్వాగతం



పెదబాబు, వాసుబాబును గజమాలలతో సత్కరిస్తున్న స్టేట్ యూత్ కమిటీ జాయింట్ సెక్రటరీ సంకు శేషు

నిడమర్రు/గణపవరం: తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా ప్రమాణ స్వీకారం అనంతరం శుక్రవారం ఉంగుటూరు నియోజకవర్గానికి వచ్చిన గాదిరాజు వెంకటసుబ్బరాజు (పెదబాబు)కు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ శ్రేణులు, పెదబాబు యువసేన పూల సత్కారాలతో ఘనస్వాగతాలు పలికారు. ఆకివీడు ఉప్పుటేరు నుంచి బయలు దేరిన కార్లు, ద్విచక్రవాహనాల ర్యాలీని సరిపల్లి గ్రామం ప్రారంభంలో గణపవరం, నిడమర్రు మండలాల వైఎస్సార్ సీపీ శ్రేణులు డీజే బ్యాండ్‌లతో, భారీ బాణసంచా కాల్పులతో ఆహ్వానించారు. అక్కడ నుంచి ఎమ్మెల్యే వాసుబాబుతో కలిసి పెదబాబు వైసీపీ ప్రచార రథంపై సరిపల్లి గ్రామం నుంచి పెదనిండ్రకొలను వరకూ 500 కార్లు, వెయ్యి ద్విచక్ర వాహనాలతో నేతలు ర్యాలీగా తరలివెళ్లారు. ర్యాలీ నిర్వహించిన సరిపల్లి, గణపవరం, బువ్వనపల్లి, మండలపర్రు, నిడమర్రు, సీతారాంపురం, రాచూరు, రావులపర్రు, పత్తేపురం, పెదనిండ్రకొలనులో వైసీపీ శ్రేణులు, పెదబాబు అభిమానులు పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనస్వాగతం పలికారు. ఈ ర్యాలీలో వైసీపీ నియోజకవర్గం పరిశీలకుడు వేండ్ర వెంకటస్వామి, జిల్లా వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు వెజ్జు వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, గణపవరం ఎంపీపీ అర్ధవరం రాము ఉన్నారు. పెదబాబు స్వగ్రామం మండలపర్రులో పెదబాబుకు ఘనంగా స్వాగతం పలికారు. సర్పంచ్ దెందుకూరి సూర్యకాంతమ్మ, త్రిమూర్తిరాజు, కాంట్రాక్టర్ దెందుకూరి సుబ్బరాజు, సంకు శ్రీను, పుప్పాల మెహర్‌కుమార్, చిలకంపాడు అప్పారావు, మొయ్యేరు శ్రీను పాల్గొన్నారు.

గజమాలతో సత్కారం: గాదిరాజు వెంకట సుబ్బరాజు (పెదబాబు)ను, ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబును బువ్వనపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ స్టేట్ యూత్ కమిటీ జాయింట్ సెక్రటరీ సంకు నాగశేషు ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించి, ఘన స్వాగతం పలికారు. గణపవరం మండలం సరిపల్లెలో గాదిరాజు వెంకటసుబ్బరాజు(పెదబాబు)కు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు వేండ్ర వెంకటస్వామి స్వాగతం పలికారు. సరిపల్లెలో వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి నడింపల్లిసోమరాజు, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి తెనాలి సునీల్, నాయకులు వాసుబాబు, పెదబాబును గజమాలతో సత్కరించారు.

వైఎస్సార్ రైతు భరోసా పంపిణీ

ఉంగుటూరు: వైఎస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్ కింద మండలంలో 759 మంది కౌలు రైతులకు (సీసీఆర్‌సీ) రూ.56.92లక్షలు పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. శుక్రవారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన కార్యక్రమానికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. అనంతరం రైతులకు చెక్కులను పంపిణీ చేశారు.

బీజేపీ ఆధ్వర్యంలో 'నా మట్టి.. నా దేశం'

ఉంగుటూరు: బీజేపీ ఆధ్వర్యంలో మండలంలో గురువారం ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా నా మట్టి... నా దేశం కార్యక్రమం నిర్వహించారు. కంసాలిగుంట, చేబ్రోలు, గోపినాథపట్నంలో కలశంలోకి మట్టిని సేకరించారు. బీజేపీ నాయకులు శరణ మారతీరాణి గారి మాట్లాడుతూ ప్రధాని మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి అమృత్ కలశాలలో మట్టి సేకరించి దేశ రాజధాని ఢిల్లీలో పవిత్ర అమృత్ వాటిక నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాలు నుంచి మట్టిని సేకరిస్తామని తెలియజేశారు.

రాట్నాలమ్మకు విశేష పూజలు



రాట్నాలమ్మ సన్నిదిలో వరలక్ష్మీ వ్రతాలు చేస్తున్న మహిళలు

పెదవేగి : మండలం రాట్నాలకుంట గ్రామంలో గల శ్రీ రాట్నాలమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరావు తెలిపారు. వరలక్ష్మి వ్రతానికి అవసరమైన పూజా సామాగ్రిని ముసునూరు మండలం గోపవరం గ్రామానికి చెందిన నందిగం హరి సూర్య ప్రకాష్ అందించగా, వ్రతంలో పాల్గొన్న భక్తులకు విజయవాడకు చెందిన రావాడ చిరంజీవి అన్న సమాధానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రాయన్నపాలెం, రాట్నాలకుంట, కొండలరావు పాలెం గ్రామాలకు చెందిన మహిళా భక్తులు వరలక్ష్మీ వ్రతం పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యం ప్రభుత్వ లక్ష్యం



వీరేశ్వరపురంలో ఆరోగ్య సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

గణపవరం: అందరికీ ఆరోగ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, దీనికోసం ఎన్నో పథకాలు అమలు చేస్తోందని గణపవరం పీహెచ్‌సీ వైద్యాధికారులు పులపర్తి సంతోష్, కిరణ్మయి అన్నారు. శుక్రవారం గణపవరం మండలం వీరేశ్వరపురంలో వైద్యసిబ్బంది ఆరోగ్య సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన ట్రైనర్లు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ ఆస్పత్రులలో అందుతున్న ఆరోగ్యసేవలపై ఆరాతీశారు. ప్రభుత్వం అమలుచేస్తున్న ఆరోగ్యపథకాలను వివరించారు. సీహెచ్‌వో జాలాది విల్సన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

- దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- కొత్త లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ



రాయన్నపాలెం సచివాలయంలో లబ్ధిదారులకు పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, ఇతర నాయకులు

పెదవేగి : అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి పథకాలు అందించడంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉంటుందని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. మండల వ్యాప్తంగా కొత్త పెన్షన్లు మంజూరైన నేపథ్యంలో దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి శుక్రవారం పెదవేగి మండలం రాయన్నపాలెం గ్రామ సచివాలయంలో కొత్త పెన్షన్ల లబ్ధిదారులకు పెన్షన్‌ను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం దశల వారీగా పెన్షన్‌ను పెంచుతూ రూ. 2,750 రూపాయల పెన్షన్ ను అందజేస్తున్నారని తెలిపారు. దెందులూరు నియోజకవర్గంలో మొత్తం 680 మంది లబ్ధిదారులకు కొత్త పెన్షన్లు మంజూరు అయ్యాయని, నేడు పండుగ వాతావరణంలో వారందరికీ జగనన్న కానుకగా పెన్షన్‌ను అందజేసే కార్యక్రమం జరిగిందని తెలియజేశారు. అనంతరం చింతలపాటివారిగూడెంలో కొత్తగా పెన్షన్‌లు మంజురైన వారికి స్థానిక నాయకులు పింఛన్లు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

టీడీపీ గ్రామనేతకు పింఛన్ అందజేత

దెందులూరు: రామారావుగూడెం టీడీపీ గ్రామ మాజీ అధ్యక్షుడు, జన్మభూమి కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చింతమనేని అనుచరుడు పర్వతనేని సుబ్బారావుకు శుక్రవారం పింఛన్ అందజేశారు. రామారావుగూడెం సర్పంచ్ పర్వతనేని శ్రావణి సుధీర్, వైఎస్సార్ సీపీ నాయకులు సుబ్బారావుకు నూతన వృద్ధాప్య పింఛన్ మంజూరవడంతో రూ.2,750 అందజేశారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ఆశయాలకు అనుగుణంగా అర్హతే ప్రామాణికంగా, కులం, మతం, వర్గం, పార్టీ చూడకుండా టీడీపీ గ్రామ నేతలకు సైతం పింఛన్‌దారులను నిస్పక్షపాతంగా ఎంపిక చేశామని సర్పంచ్ శ్రావణి సుధీర్ అన్నారు. ఎంపీటీసీ కాలి ఇశ్రాయేలు, పార్టీ గ్రామ అధ్యక్షుడు పర్వతనేని వెంకట్రాజు, ఉపసర్పంచ్ పసుపులేటి శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు పీ ప్రసాద్, పర్వతనేని నరేంద్ర, రామకృష్ణ, సొసైటీ మెంబరు కాలి రాంబాబు, నాయకులు ముదునూరి శ్రీనివాసరావు, గుల్లా ప్రసాద్, దేవసహాయం, మందపాటి సుగుణరావు గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీ

భీమడోలు: వైఎస్సార్ పింఛన్ కానుకను శుక్రవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ నెలలో కొత్తగా మంజూరైన పింఛన్ల నగదును లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి అందించారు. మండల వ్యాప్తంగా గతంలో 8,676 ఫించన్లు ఉండేవి. కొత్తగా 186 మంజూరు కావడంతో వాటి సంఖ్య 8,862కు పెరిగింది. మండలంలోని వృద్ధులు, వితంతులు, వికలాంగులు, దీర్ఘకాలిక రోగులకు రూ.2,46,54000 అందిస్తుంది. తొలి రోజు 80శాతానికి పైగా వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేసారు. పోలసానిపల్లిలో నూతనంగా మంజూరైన పింఛన్లు సర్పంచ్ షేక్ రహీమాబేగం హసేనా ఆధ్వర్యంలో ఎంపీటీసీ అంబటి దేవీ నాగేంద్రప్రసాద్, వార్డు సభ్యులు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి వారికి నగదు పంపిణీ చేసారు. పోలసానిపల్లిలోని 12వ వార్డులో కొత్తగా మంజూరైన వారికి నగదును స్వయంగా అందించారు. అనంతమ్మ, కోట శ్రీనివాసరావు, మడికే అయ్యప్ప, వార్డు ఇన్‌చార్జి బొద్దాని ప్రసాద్, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పారదర్శకంగా పింఛన్ల పంపిణీ

పెదపాడు: కుల, మత పార్టీ వర్గ బేధాలు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమని దెందులూరు ఏఎంసీ చైర్మన్ అప్పన కనకదుర్గా ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన 56 పింఛన్లకు గాను శుక్రవారం గ్రామ సర్పంచ్ చిన్నాల ఝాన్సీ, ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్ చేతుల మీదుగా 26 పింఛన్లు పంపిణీ చేశారు. అప్పనవీడులోని టీడీపీ నాయకుడు మట్టా పుల్లయ్య భార్య శేషారత్నంకు సైతం పింఛన్ మంజూరు చేశారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో కరీమ్ తదితరులు పాల్గొన్నారు

CHANGE OF NAME

I J SARA W/O Jakkula Fransis H.No.10-165 kondayyapeta,kaikaram, Ungturu mandalam, Eluru district. Changing My Name From J. Sara W/O Jakkula Fransis (old name) to JAKKULA AAGNES (New Name) Hence Forth i am being called as JAKKULA AAGNES (New Name) For All Purposes.